# నాణ్యమైన ఆహార పదార్ధలను అందించాలి

: అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

మూడు చింతలపల్లి మండల్ పోంతరం గ్రామమం లో నూతనంగా తందూర్ రెస్టారెంట్ ప్రారంభం.

ముఖ్య అతిధులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 27**

శుభ్రతలను పాటిస్తు నాణ్యమైన ఆహార పదార్ధలను అందించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నాడు. మూడు చింతలపల్లి మండల్ పోంతరం గ్రామమం లో నూతనంగా ఏర్పాటు చేసిన తందూర్ రెస్టారెంట్ ను ముఖ్య అతిధులుగా విచ్చేసిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి లతో కలసి సోమవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతు నాణ్యమైన ఆహారం అందిచడం, పరిశుభ్రమైన పదార్థాలను సరసమైన ధరలకు ప్రజలకు అందిస్తూ మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ , డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ బొమ్మల పల్లి నర్సింహా యాదవ్, సీనియర్ నాయకులు గొన్న మహేందర్ రెడ్డి, హాజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీబ్ ముదిన్, తూముకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, శామీర్ పేట్ మండల్



అధ్యక్షులు వైస్ గౌడ్, మూడు చింతలపల్లి మండల్ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మూడు చింతలపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు





# ఎన్‌సీసీ బాలికల సీనియర్ కంటెంజెంట్ కమాండర్ గా 'కిరత్ ఉల్ ఐన్'

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బహుమతి ...

పేరేడ్ గ్రౌండ్ ఉత్సవాల్లో అకట్టుకున్న ఎన్ సీసీ బాలికల ర్యాలీ...

**తెలంగాణవీణ, సికింద్రాబాద్**

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఎన్ సీసీ తెలంగాణ రాష్ట్ర బాలికల క్యాడెట్స్ కవాతు బహుమతి గెలుచుకుంది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా , రాష్ట్ర ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సమక్షంలో బాలికల సీనియర్ కంటెంజెంట్ కమాండర్ కిరత్ ఉల్ ఐన్ (%u+22ూెూ%118246) బహుమతి తీసుకుంది. నాచారంలో ని సెంయిట్ పయస్ డిగ్రి, పీజీ కళాశాలలో కిరత్ ఉల్ ఐన్ డ్రిగ్రి బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. తండ్రి అబ్దుల్ నజీర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తల్లి షబానా బేగం షేషాపహాడ్ నార్త్ లాలాగూడకు నివాసి, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కంటింజెంట్ కమాండర్ కిరత్–ఉల్–ఐన్ నేతృత్వంలోని బాలికల ర్యాలీకి బహుమతి లభించడం పట్ల కళాశాలతో పాటు విద్యార్థినీ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.





# నాచారం లో మాదిగ బంధువుల సమావేశం

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

30 ఏండ్ల ఎమ్మార్పీఎస్ పోరాటానికి వేదికగా ఫిబ్రవరి 7 న జరిగే లక్షల డప్పులు వేల గొంతుల భారీ సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయడానికి సహకరంగా ఫిబ్రవరి 03 న నాచారం లో ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా సబ్బండ కులాల సహకార సభ నిర్వహించడం జరుగుతుంది. ఇ సభకు ముఖ్య అతిథి గా వస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మద్దతు గా సహకార సదస్సు నిర్వహిస్తున్నారు.







# వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థిని పూర్ణిమ జాతీయగీతం ఆలపనతో ఈ కార్యక్రమం ప్రారంభమైనది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సీతాఫల్ మండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్రమ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వారి ప్రసంగంలో భారత రాజ్యాంగంలో పొందుపరచిన ఆశయాలను స్పష్టంగా వివరించారు. అనంతరం వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రభు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ, భారతదేశ ప్రజాస్వామ్య విలువలు,స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు తమ జీవితాల్లో దేశ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ ఈశ్వర్, డా.ఏ. ముక్తావాణి, డా. పద్మజ, పిఈటి జగన్మోహన్ లతో పాటుగా ఇతర అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది పాల్గోన్నారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డా.ఆర్ లావణ్య ధన్యవాద జ్ఞాపనం చేశారు. విద్యార్థులు సాహిత్ లాల్, హరిశ్చంద్ర, శ్రీలక్ష్మి,వేణుగోపాల్ 76వ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై ప్రసంగించారు.జూనియర్ కళాశాల అధ్యాపక బృందం కార్యాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.






# మాణికేశ్వర్నగర్లో గణతంత్ర వేడుకలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

ఓయూ మాణికేశ్వర్నగర్(వడ్డెర బస్తీ)లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్ఆర్ఎస్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆలకుంట గణేష్, బోనగిరి నగ్రష్, శివరాత్రి కోటేష్, రాపోలు వెంకట్, గోగుల మోహన్, మల్లేష్ తదితరులున్నారు.




# ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ను పరామర్శించిన తెలంగాణ పెద్దన్న రాజేష్ గౌడ్ దంపతులు

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

ఇటీవల గుండె పోటు కారణంగా చికిత్స పొంది కోలుకున్న సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ను మోండా మార్కెట్ లోని ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు కలుసుకొని పరామర్శించారు. మెట్టుగూడ డివిజన్ సీనియర్ నాయకులు తెలంగాణ పెద్దన్న రాజేష్ గౌడ్ దంపతులు పద్మారావు గౌడ్ ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# నారాయణ పాఠశాలలో మాస్టర్ చెఫ్ కాంటెస్ట్

**తెలంగాణ వీణ/నాచారం:**

నారాయణ పాఠశాలలో సోమవారం నారాయణ ముస్టర్ చెఫ్ కాంటెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జి.యం.గోపాలెరెడ్డి, ఎజియం బాల పరమేశ్వర్ రావ్,పాఠశాల పధానోపాధ్యాయులు, డాక్టర్ పశుల శ్రీనివాస్ విచ్చేసి విద్యార్థులు చేసిన వంటకాలను రుచిచూసి వారిని అభినందించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతోపాటు ఇటువంటి కార్యక్రమాలల్లో పాల్గోనాలని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరుల పాల్గొన్నారు.



